## అంతర్జాతీయ క్రీడల్లో మచ్చ బొల్లారం కి గర్వకారణమైన షేక్ కలీమ్...

**–థాయ్‌లాండ్ లో ఘన విజయం రెండు బంగారు, ఒక వెండి పతకంతో దేశ గర్వం పెంచిన యువ క్రీడాకారుడు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 13 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన కరాటే ఛాంపియన్ షేక్ కలీమ్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి భారత్ ప్రతిష్ఠను



ఎత్తుకు చేర్చాడు.థాయ్‌లాండ్‌లో జరిగిన వరల్డ్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో భారత తరఫున ప్రాతినిధ్యం వహించిన షేక్ కలీమ్ అద్భుత ప్రతిభతో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించాడు.ఈ పోటీలు అక్టోబర్ 28 నుండి నవంబర్ 1 వరకు థాయ్‌లాండ్‌లోని పటాయా నగరంలో జరిగాయి. షేక్ కలీమ్ తన కసరత్తు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో క్యూబా వంటి బలమైన జట్లను ఓడించి, ఫైనల్‌లో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించాడు.ఈ విజయంతో కలీమ్ తన మూడవ అంతర్జాతీయ గోల్డ్ సాధనగా నిలిచాడు.మచ్చ బొల్లారం కి చెందిన ఈ యువకుడు చిన్న వయసులోనే కుఫూ పట్ల ఆసక్తి పెంచుకుని, కఠినమైన శిక్షణతో అనేక స్థానిక, జాతీయ, అంతర్జాతీయ బహుమతులు సాధించాడు.ఎమ్మెల్యే



మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా సన్మానం ఇటీవలి విజయాన్ని పురస్కరించుకుని మైనారిటీ నాయకుడు మహమ్మద్ జావిద్, చెలిమల మహేష్, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు కోచ్ ఎం.డి. జాంగీర్ కలిసి షేక్ కలీమ్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు.బొల్లారం యువతకు ఇది ప్రేరణాత్మక ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.మన ప్రాంతానికి చెందిన యువకుడు ప్రపంచ వేదికపై భారత్‌కు గోల్డ్ మెడల్ తెచ్చి గర్వపడేలా చేశాడు. ఇది కేవలం షేక్ కలీమ్ విజయమే కాదు, బొల్లారం ప్రజల గర్వకారణం కూడా,అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.షేక్ కలీమ్ ఈ విజయాన్ని తన కోచ్, కుటుంబం,మరియు భారత జట్టుకు అంకితం చేశారు.నా గోల్డ్ మెడల్ నా దేశానికే అంకితం. ఇది కేవలం క్రీడా విజయం కాదు, దేశ గౌరవానికి ఒక చిన్న సహకారం,అని షేక్ కలీమ్ అన్నారు.అలాగే, మచ్చ బొల్లారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కుఫూ శిక్షణ అందిస్తున్నానని తెలిపారు.భారత్‌కు మరో స్వర్ణ పతకం థాయ్‌లాండ్‌లో అంతర్జాతీయ ఛాంపియన్ షిప్‌లో ఘన విజయం థాయ్‌లాండ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు మరోసారి తన ప్రతిభను చాటుకుంది. క్యూబా జట్టుపై ఉత్కంఠభరిత పోరులో 22 పాయింట్ల ఆధిక్యంతో విజయం సాధిస్తూ భారత జట్టు బంగారు పతకాన్ని గెలుచుకుంది.ఈ విజయంతో భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మూడో స్వర్ణ పతకం లభించింది. జట్టు క్రీడాకారుల అంకితభావం,కఠోర శిక్షణ, మరియు దేశపట్ల గౌరవం మరోసారి ప్రపంచం ముందు నిలిచాయి.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

**–రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన...**

**–హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 13** బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో



భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు. విద్యాలయాలు, హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హోమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీ వీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 13 మన వార్త** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతంలో మురుగు నీటి సమస్యలను పరిశీలించేందుకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ఎస్‌బీ అధికారి శేఖర్, సిబ్బంది ఇమ్రాన్, ప్రేం, సాజిద్, వీరమణి తదితరులు



పాల్గొన్నారు.స్థానిక నివాసులు నెస్ట్‌కాన్ అపార్ట్‌మెంట్ సమీపంలో మురుగు లైన్ సమస్యలు, దుర్వాసన, నీటి నిల్వలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్పొరేటర్ కి వివరించారు.దీనిపై స్పందించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు రాకుండా వెంటనే మురుగు లైన్ పనులను ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి,అని అధికారులను ఆదేశించారు.అల్వాల్ డివిజన్ లోని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ లక్ష్యమని కార్పొరేటర్ తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు అభినందన

**గంభీరావుపేట నవంబర్ 13 మన వార్త ప్రతినిధి.**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ లో బి.ఏ.ఫైనలియర్ చదువుతున్న సామల్ల సంపత్,గుజరాత్ లోని రామచంద్రనాథ్ నార్త్ గుజరాత్ విశ్వవిద్యాలయంలో



అక్టోబర్ 31 నుంచి ఈనెల తొమ్మిదో తేదీ వరకు జరిగిన ప్రీ రిపబ్లిక్ డే శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. శిక్షణ పూర్తి చేసుకొని బుధవారం తిరిగి రాగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి శిక్షణ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొనడానికి ఎంపిక అవుతారని తెలిపారు. ఈ అవకాశం మనకు కళాశాల విద్యార్థి సామల సంపత్ ఎంపిక కావటం గర్వకారణం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, పాక ధర్మపురి, ఐ కుక్ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు,టి.ఎస్.కే.సి.కోఆర్డినేటర్ డాక్టర్.జై. శ్రావణ్ కుమార్, వి.వాణి,డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్.కె. వి.బిక్షమయ్య, మనోహర్,జగన్నాథం మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భార్గవి, రమ్య, రవీందర్, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అభినందించారు.

## రెండు నెలల చీకటికి తెర – కౌకూర్ ఆర్జీకె కాలనీలో వీధి దీపాలు వెలిగిన వెలుగు

**–'మన వార్త'లో ప్రచురణ తర్వాత స్పందించిన అధికారులు కాలనీవాసుల్లో ఆనందం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, నవంబర్ 13 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

కౌకూర్ ఆర్జీకె కాలనీలో వీధి దీపాలులేక రెండు నెలల నుండి చీకట్లో కాలనీ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 12 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ ఆర్జీకె కాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు పనిచేయకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రత్యేకంగా రేణుక ఎల్లమ్మ గుడి ముందు ఉన్న బ్లాక్ నంబర్ 19 ప్రాంతం పూర్తిగా చీకటిలో మునిగిపోవడంతో రాత్రి వేళలు స్థానికులు బయటకి రావడానికి కూడా భయపడుతున్నారు. కాలనీవాసుల ప్రకారం, సమస్యను అనేకసార్లు జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేసినా ఎటువంటి చర్యలు కనిపించలేదని వాపోతున్నారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు చీకటి కారణంగా రాత్రి ఇంటి ముందుకే రావడానికి సంకోచించే పరిస్థితి నెలకొంది.చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం పెరుగుతోందనే భయం స్థానికుల్లో ఉంది. చిన్న పిల్లలు సాయంత్రం బయట ఆడుకోవడానికి కూడా ధైర్యం చేయలేకపోతున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రజలు జిహెచ్ఎంసి అధికారులను కోరుతున్నారు.వీధి దీపాల పునరుద్ధరణతో కాలనీ ప్రజల భద్రత, శాంతి, నిత్యజీవితం పునరుద్ధరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కాలనీవాసుల విజ్ఞప్తి రెండు నెలలుగా మా కాలనీ చీకటిలో కూరుకుపోయింది. కనీసం ఇప్పుడు అయినా దీపాలు వెలిగించే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

epaper.manavaartha.net
13 Nov 2025 - Page 2

ఆర్జీకె కాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు పనిచేయకపోవడంతో కాలనీ చీకటిలో మునిగిపోయింది. ఈ పరిస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ప్రత్యేకంగా రేణుక ఎల్లమ్మ గుడి ముందు ఉన్న బ్లాక్ నంబర్ 19 ప్రాంతం పూర్తిగా చీకటిలో ఉండడంతో రాత్రి వేళల్లో స్థానికులు బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది.కాలనీవాసుల ప్రకారం, సమస్యను పలు సార్లు జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేసినా ఎటువంటి చర్యలు కనిపించలేదని వాపోయారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు చీకటి కారణంగా రాత్రివేళ ఇంటి ముందుకే రావడానికి కూడా సంకోచించే పరిస్థితి నెలకొంది.చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం పెరుగుతోందనే భయం స్థానికుల్లో నెలకొంది. చిన్న పిల్లలు సాయంత్రం బయట ఆడుకోవడానికి కూడా ధైర్యంచేయలేకపోతున్నారని వారు పేర్కొన్నారు.'మన వార్త' ప్రభావం అధికారుల తక్షణ స్పందన 'మన వార్త' పత్రికలో ఈ సమస్య ప్రచురితమైన వెంటనే జిహెచ్ఎంసి అధికారులు చురుకుగా స్పందించారు. సంబంధిత ప్రాంతంలో పనిచేయని వీధి దీపాలను పునరుద్ధరించి, మళ్లీ వెలిగేలా చర్యలు తీసుకున్నారు.దీంతో రెండు నెలలుగా చీకటిలో మగ్గిన కౌకూర్ ఆర్జీకె కాలనీ తిరిగి వెలుగుతో నిండిపోయింది.దీపాలు వెలిగిన వెంటనే కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.రెండు నెలలుగా మా కాలనీ చీకటిలో మగ్గిపోయింది. ఇప్పుడు వీధి దీపాలు వెలగడంతో మాకు ఊరట కలిగింది, అని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సోషల్ యాక్టివిస్ట్ తుడిమెల మల్లికార్జున్, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, మరియు జిహెచ్ఎంసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.వీధి దీపాల పునరుద్ధరణతో కాలనీ ప్రజల భద్రత, శాంతి, మరియు నిత్యజీవితం తిరిగి సజావుగా సాగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుమలయ్యగుట్టనుపర్యటనకేంద్రంగాప్రకటించాలి



**–వనపర్తి జిల్లా బిజెపిధార్మికసెల్ ఎండోమెంట్ కో కన్వీనర్ భగవంతు యాదవ్**

**పెబ్బేరు.నవంబర్13(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా లో అతి పురాతనమైన తిరుమలయగుట్టను పర్యటన కేంద్రంగా ప్రకటించాలని వనపర్తి జిల్లా బిజెపి ధార్మిక సెల్ ఎండోమెంట్ కో కన్వీనర్ భగవంతుయాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రజలు ప్రతినెల ఏడవ తేదీన తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించడం కోసం వెళ్తుంటారు. కానీ డబ్బులేని నిరుపేద హిందువుల కోసం వనపర్తి పట్టణమునకు అతిసమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే విధంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలని.అక్కడ నిత్యం పూజకార్యక్రమాలు నిర్వహించే విధంగా.ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినారు. ప్రభుత్వం వెంటనే తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా ప్రకటన చేసి ఆలయ అభివృద్ధి కొరకురెండు కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

## ఘనంగా కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు



**మధిర,నవంబర్ 13(మన వార్త):**తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు అన్నారు.గురువారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,బి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు,బి ఆర్ ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ వై వి అప్పారావు, ముత్తవరపు ప్యారి,ఇక్బాల్, ఆళ్ల నాగబాబు,మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి,గంగవరపు రామకృష్ణ,కపిలవాయి జగన్,వేల్పుల శివ,రమేష్, చీదిరాలా రాంబాబు,అక్బర్, లంకెమల్ల నాగేశ్వరరావు, ఆవుల గోపి,దర్శి నాగేశ్వరరావు,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు దుకాణాలు హోటలలో బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీలు



**చిన్న శంకరం పేట నవంబర్ 13( మన వార్త ప్రతినిధి)**యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని మాదక ద్రవ్యాల నిర్మూలన తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాంబు స్క్వాడ్, నార్కటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టినట్లు హెడ్ కానిస్టేబుల్ పసిరుద్దీన్ తెలిపారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రద్దీ ప్రాంతాలలో కిరాణము, హోటల్ ల తోపాటు మీర్జాపల్లి రైల్వేస్టేషన్ లో నార్కోటిక్ జాగిలాలు బాంబు స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పసిరుద్దీన్ సిద్ధిరాములు, శ్రవణ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.


## బాలానగర్ పీహెచ్ సి లో ఆశా వర్కర్లకు న్యాయం చేయాలి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నవంబర్ 13 మన వార్త :**బాలానగర్ పీహెచ్ సి పరిధిలోని వివి నగర్ సబ్‌సెంటర్‌లో పనిచేస్తున్న ఏడు మంది ఆశా వర్కర్లకు అక్టోబర్ నెల జీతాలు ఇవ్వకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పనిచేసినప్పటికీ ఏ ఎన్ సి టార్గెట్ పూర్తి కాలేదు అనే కారణంతో పారితోషికం జీరోగా



వేయడం అన్యాయం అని ఆశా వర్కర్లు ఆరోపిస్తున్నారు. ఆశా వర్కర్లు తెలిపారు తమ పని దినసరి పద్ధతిలో క్రమంగా నిర్వహించినప్పటికీ, అంచనా ఏఎన్ సి టార్గెట్‌ను ఆధారంగా చేసుకుని జీతం నిరాకరించడం పూర్తిగా అన్యాయమని అన్నారు. ఈ విషయంలో జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నేతలు జిల్లా వైద్యాధికారి, డీపీ హెచ్ ఎన్ కు వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్ కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ. ఆశా వర్కర్లు పారితోషికం కోసం పనిచేస్తారు, కానీ అంచనా ఏఅన్ సి టార్గెట్ పేరుతో జీతం నిలిపివేయడం సరికాదు. ఆ ప్రాంతంలో గర్భిణీలు లేకపోతే అది ఆశా తప్పు కాదు. ఇలా చేయడం వాళ్ల కుటుంబాల్లో కలహాలకు కారణమవుతోంది, అని పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కే. ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ. ఆశా వర్కర్లతో మాన్యువల్‌లో లేని ఎన్నో పనులు చేయించుకుంటున్నారు ఆన్లైన్ డ్యూటీలు, సర్వేలు, సబ్‌సెంటర్ సేవలు,పి ఎస్ సి పనులు అయినప్పటికీ చివరికి జీతం జీరోగా వేయడం బాధాకరం. అంతేకాదు, ఏఎన్ఎంలు బూతులు తిట్టడం, బెదిరించడం వంటి వేధింపులు ఆపాలి, అనిహెచ్చరించారు. తమపై జరుగుతున్న ఈ అన్యాయంపై స్పందించాల్సిన పి ఎన్ హెచ్ అధికారులు కూడా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆశా వర్కర్లు తెలిపారు. ఒక నెల జీతం నిలిపివేయడం వలన పలువురు ఆశా వర్కర్ల కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని, మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు వాపోయారు. యూనియన్ నేతలు తెలిపారు. ఆశా వర్కర్లకు న్యాయం చేయకపోతే, ఈ దురాగతాలను సీఐటీయూ ఆశా యూనియన్ భరించదు. ముందు బాలానగర్ పీ హెచ్ సి వద్ద ధర్నా నిర్వహిస్తాం, అవసరమైతే జిల్లా వ్యాప్తంగా పోరాటం చేపడతాం,అని హెచ్చరించారు. ఆశాలపై వేధింపులు ఆపాలి జీతాలు వెంటనే చెల్లించాలి! అని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు.

## నార్లాపూర్ లో ఉచిత వైద్య శిబిరం...



**-వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను చేసిన డాక్టర్ మోహన్ నాయక్...**

**నిజాంపేట నవంబర్13( మన వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్, మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. వైద్య శిబిరంలో సుమారు 500 మంది వరకు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ వారికి ఆర్థిక సహాయాలు అందిస్తూ దయ హృదయంతో గ్రామ గ్రామాన ఆరోగ్య ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ మన్నెల పొందుతున్న మోహన్ నాయక్ గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, శ్రీశైలం బోయిని చంద్రం,రాజు, లీలా గ్రూప్ సభ్యులు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్



**రామాయంపేట నవంబర్ 13 ( మన వార్త ప్రతినిధి )**రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో రామయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు, వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్నటువంటి వివిధ పథకాలు వాటి అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు సంబంధించిన రైతు భరోసా, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంటల నమోదు, ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు నేస్తం, జాతీయ ఆహార భద్రతా పథకం, వరి కొనుగోలు , వంటి పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు, ఈ కార్యక్రమ లో రామయంపేట డివిజన్లోని మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గిన్నారు .

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**రామాయంపేట నవంబర్ 13 ( మన భారత ప్రతినిధి )**విద్య,ఉద్యోగాలు, చట్టసభలు, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి



తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం డిమాండ్ చేశారు, మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు, మెదక్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన దీక్ష శిబిరంలో పెద్ద ఎత్తున బీసీ సంఘాలనాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అనేది ఎవరో ఇచ్చేది కాదని మా హక్కు కోసం మేము పోరాటం చేయడం జరుగుతుందని విద్య ఉద్యోగ,రాజకీయ, రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు, హక్కుల కోసం బీసీలు ఐక్యంగా నిలిస్తేనే సమాజంలో న్యాయం సాధించగలుగుతామని రాజ్యాంగంలో సవరణ చేసేందుకే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని వారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి లో ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 42% రిజర్వేషన్ అమలు చేస్తూ జీవో జారీ చేయాలని లేని పక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు, తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి సంఘాల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ సాధన కోసం పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు, అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు తీర్మానించినప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో జనాభా ప్రాతిపదికన కోసం రిజర్వేషన్ల కోసం డిమాండ్ చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మెట్టు గంగారం, జిల్లా నాయకులు పోచమ్మల గణేష్, శ్రీశైలం, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, అల్లాడి వెంకటేష్, మామిడి సిద్ధిరాములు రాము తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ కొనుగోలు దాకా రైతులకు అండగా ఉండాలి

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-ఖరీఫ్ సీజన్ 2025- 2026 కొనుగోళ్లపై సమీక్ష సమావేశం...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 13** ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల చివరి గింజ కొనుగోలు వరకూ రైతులకు అధికారులు అండగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025- 2026 వరి, పత్తి, మక్కల కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జిల్లాలో 4,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఐకేపీ 156, పీఏసీ ఎస్ 72, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 మొత్తం 236 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, సీసీఐ ఆధ్వర్యంలో ఐదు కొనుగోలు కేంద్రాలు, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలుకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం, 17 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టి, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సీఎంఆర్ ఇవ్వాలని, బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని సూచించారు. రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, ఇతర రైతుల వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారు పంట ఉత్పత్తులు విక్రయించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. పంటల నమోదు ఆన్లైన్లో పక్కాగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్ ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ అధికారులు, లారీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఐఈ సమిట్‌కు ముందు ఏపీ-తైవాన్ భాగస్వామ్యానికి రెండు కీలక ఒప్పందాలు

- విశాఖలో సీఎం చంద్రబాబు ఎంఓయూల సంతకం...
- అధునాతన తయారీ రంగాన్ని బలపరిచే వ్యూహాత్మక పెట్టుబడులు...
- "స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047" లక్ష్యాల దిశగా ఆంధ్రప్రదేశ్ ముందడుగు...



(విశాఖపట్నం, నవంబర్ 13)సీఐఈ పార్టనర్‌షిప్ సమిట్‌కు ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రముఖ తైవాన్ కంపెనీలతో రెండు వ్యూహాత్మక ఎంఓయూలను విశాఖపట్నంలో కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన ఈ ఒప్పందాలు, రాష్ట్రాన్ని అధునాతన తయారీ రంగంలో దేశవ్యాప్తంగా ముఖ్య కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక మలుపుగా భావిస్తున్నారు. తైవాన్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు ఆధునిక మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ప్రిసిషన్ ఇంజనీరింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ ఒప్పందాల ద్వారా విశాఖ, కర్నూలు, శ్రీకాకుళం కారిడార్‌ల్లో ఆధునిక తయారీ సదుపాయాలు, విలువ ఆధారిత పారిశ్రామిక క్లస్టర్లు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఉత్సాహం రానుంది. స్థానిక యువతకు అధిక నైపుణ్య ఉద్యోగాలు, స్టార్టప్ అవకాశాలు, టెక్ ట్రాన్స్‌ఫర్ వంటి ప్రయోజనాలు కూడా కలగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047" లో భాగంగా ప్రపంచస్థాయి పరిశ్రమలను ఆకర్షించేందుకు చేపట్టిన సంస్కరణలు ఫలించడం మొదలైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. విదేశీ పెట్టుబడిదారులకు సింగిల్ డెస్క్ పాలసీ, వేగవంతమైన అనుమతులు, పరిశ్రమలకు సమగ్ర మౌలిక వసతుల కల్పనఈ మూడు అంశాలు ఏపీని పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మార్చుతున్నాయని పరిశ్రమ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ఒప్పందాలతో రాష్ట్రంలో పర్యావరణహిత తయారీ సాంకేతికతలు, సస్టైనబుల్ ఇండస్ట్రియల్ మోడళ్లు బలోపేతమవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రాబోయే సీఐఈ పార్టనర్‌షిప్ సమిట్‌లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు ఏపీతో భాగస్వామ్యం కోసం ముందుకొచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

## ఆపరేషన్ అరణ్య హ్యాష్‌ట్యాగ్‌తో పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్

- శేషాచలం తూర్పు కనుమల్లో ఎర్రచందనం దోపిడీపై కఠిన చర్యలకు సంకేతాలు...
- అడవికి, ప్రకృతికి జరిగిన ద్రోహం నన్ను కలిచివేసింది : ఉప ముఖ్యమంత్రి...



(అమరావతి, నవంబర్ 13) జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన తాజా ట్వీట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. 'చఆపరేషన్ అరణ్య' అనే హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన ఈ పోస్ట్, రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లింగ్‌పై బలమైన చర్యలకు సిద్ధమవుతోందనే సంకేతాలు ఇస్తోంది. శేషాచలం అటవీ ప్రాంతాలు, తూర్పు కనుమల్లో గత కొన్నేళ్లుగా జరిగిన భారీ స్థాయి దోపిడీపై పవన్ చేసిన వ్యాఖ్యలు కొత్త దిశగా దృష్టిని మళ్లిస్తున్నాయి. తాను ఇటీవల చదివిన "ది వైల్డ్ ఈస్ట్" పుస్తకంలోని వివరాలు తనను తీవ్రంగా కుదిపేశాయని పవన్ కల్యాణ్ తెలిపారు. "శేషాచలం, తూర్పు కనుమల్లో సహజ సంపదను ఎలా దోచుకున్నారు%ొ% అది కూడా వ్యవస్థ కళ్లెదుటే ఎలా జరిగింది%ొ% పుస్తకం చదువుతున్నంతసేపు ఆశ్చర్యానికి గురయ్యాను" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయం ముసుగులో కొందరు నేతలు మాఫియా డాన్లా వ్యవహరించినట్లు పుస్తకం స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. పుస్తకంలోని ఒక పాత్రను ప్రస్తావిస్తూ పవన్, "ఓ చిన్న కాంట్రాక్టర్ అధికార దాహంతో ఎలా పెద్ద ఎర్రచందనం మాఫియా అధినేతగా మారాడో రచయిత అద్భుతంగా చిత్రించారు. అక్కడ కేవలం నేరమే కాదు%ొ% అడవులకు, నేలకు, ప్రజలకు జరిగిన ద్రోహాన్ని మనసులో అనుభూతి చెందగలం" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఎర్రచందనం స్మగ్లింగ్ మితిమీరి పెరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వం త్వరలోనే స్పెషల్ డ్రైవ్ ప్రారంభించే సూచనగా పరిగణించబడుతున్నాయి. అటవీ, పర్యావరణ శాఖ బాధ్యతలను నిర్వహిస్తున్న పవన్ ఇటీవలే "అటవీ భూములపై ఎటువంటి అక్రమాలు జరగనివ్వం" అని ప్రకటించిన సంగతి తెలిసిందే. పవన్ చేసిన ఈ ట్వీట్ అడవులు, సహజ వనరుల పరిరక్షణపై ప్రభుత్వం మరింత దృఢమైన వైఖరి తీసుకోబోతోందని స్పష్టంగా తెలియజేస్తోంది.

## పురాతన ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి



**మధిర,నవంబర్ 13(మన వార్త):**కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మౌలేశ్వర స్వామి పురాతన ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెండు కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గురువారం మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎలిఫడ్లో ఆలయ నిర్మాణా శంకుస్థాపనకు వచ్చిన భట్టి విక్రమార్కకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని గుడి వద్దకు చేరుకుని భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెసే

**–డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క...**

**మధిర,నవంబర్ 13(మన వార్త):**ప్రజలకు ఇచ్చిన మాట మేరకే ప్రభుత్వం పనిచేస్తోందని,ప్రజా ప్రభుత్వం ప్రజలకే అంకితం అయిందని,ప్రభుత్వం ప్రజలకి జవాబుదారీగా ఉంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి



విక్రమార్క అన్నారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేసే వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.రైతులకు ఉచితంగా కరెంట్ ఇచ్చింది, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లు ఎంత త్వరగా నిర్మించుకుంటే,అంత వేగంగా బిల్లులు మంజూరు అవుతాయని భట్టి తెలిపారు.ప్రజల డబ్బు దోపిడీకి గురి కాకుండా ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు.ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అది అత్యంత ప్రమాదకరం' అని హెచ్చరించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు. వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్నాం.. అని అన్నారు. మహిళల ఆత్మగౌరవం కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడం లక్ష్యమని చెప్పారు.మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులతో ఉన్న ఇందిరా మహిళా డైరీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి పేర్కొన్నారు.రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గుర్తుచేస్తూ, యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే నా ధ్యేయం మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకూ గౌరవం తీసుకువస్తాను అని డిప్యూటీ భట్టి విక్రమార్క అన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ లో వెంకటాపూర్ మండలం నుండి ఇద్దరికీ అవకాశం

**–జిల్లా ఉపాధ్యక్షులు గా పులి రమేష్ గౌడ్( వెంకటాపూర్ )**

**–సహాయ కార్యదర్శి మామిండ్ల సంపత్ గౌడ్ (లక్ష్మి దేవిపేట)**


**వెంకటాపూర్( రామప్ప) నవంబర్13 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్ కల్లు గీత కార్మికుల సమస్య





ల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్ జిల్లా సహాయకార్యదర్శ మామిండ్ల సంపత్ గౌడ్ అన్నారు. ఈమెరకు ఈనెల 8 న జరిగిన కేజీకేస్ జిల్లా మహా సభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనివారు అన్నారు. మా మీద నమ్మకం తో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లకు జిల్లా లోని కల్లు గీత కార్మికులకు అభినందనలు తెలిపారు..

# నూతన వధూవరు ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



**మధిర,నవంబర్13( మన వార్త )** మధిర మండల పరిధి మర్లపాడు గ్రామానికి చెందిన కటికల శ్రీనివాసరెడ్డి (హెూంగార్డు)రాధ దంపతుల కుమారుడు మణికంఠ రెడ్డి చంద్రహాసినిల వివాహ వేడుకకు ఖమ్మం దానవాయిగూడెంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య, మర్లపాడు సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి,చల్లా శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్నారికి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

**–తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి అజాన్...**

**పెబ్బేరు.నవంబర్13 (మన వార్త ప్రతినిధి)**ఈరోజు సంవత్సరం బాబు అజాన్ కు సమయానికి రక్త దానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. పెబ్బేరు మండలానికి



చెందిన సలీం కుమారుడు సంవత్సరం బాబు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నాడు.చిన్నారికి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలి. కుటుంబ సభ్యులు ప్రతిసారి యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించగా వారు వెంటనే స్పందించి బాబుకు రక్తం సమకూరుస్తున్నారు.ఈరోజు వనపర్తి లో ఫౌండేషన్ మెంబర్స్ అఖిల్ గౌడ్,రాజు రక్తదానం చేశారు.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ మెంబర్స్ రాజు,అఖిల్ గౌడ్,జగదీశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**జమ్మికుంట, నవంబర్ 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో వ్యవసాయ పత్తి మార్కెట్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా ప్రాంతీయ జిల్లాల రీజినల్ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు.ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీఐలు అనిల్ కుమార్, వరుణ్ కుమార్ తనిఖీలు చేపట్టారు.పలు రికార్డులతోటు కాటన్ ట్రేడర్స్, రైస్ మిల్లుల ట్రెడర్స్, మక్కల ట్రేడర్స్ నుంచి వ్యవసాయ మార్కెట్ కు చెల్లించె లావాదేవీలు రికార్డు లను సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

# టీఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల శాఖ ఎన్నికలు

**–టిఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల అధ్యక్షునిగా ముత్తయ్య గారి నాగరాజు...**

**–2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి...**

**–టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 13** నేడు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల శాఖ సమావేశం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ పాఠశాల ఆవరణలో జరిగినది. ఈ సమావేశానికి





సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు. గంభీరావుపేట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఆసాని అనిల్ రెడ్డి వ్యవహరించారు.నూతన కార్యవర్గం టిఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల అధ్యక్షులుగా ముత్తయ్య గారి నాగరాజు (సోషల్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గంభీరావుపేట్) గంభీరావుపేట మండల ప్రధాన కార్యదర్శి గా చిట్టెంపెల్లి బాల కిషన్ (స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గంభీరావుపేట ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా ఎస్. సంధ్యారాణి, నజీనా బేగం, గుడి కాడి కొమరయ్య, శనిగరం బాలరాజు, విశ్వనాథుల ప్రసాద్ జిల్లా కౌన్సిలర్లు గా బోయన్న గారి నారాయణ, బానోతు వర్జున్, గద్యాడపూ శ్రీనివాస్, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, శనిగరం రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నికైన ముత్తయ్యగారి నాగరాజు, చిట్టెంపల్లి బాలకిషన్ లు మాట్లాడుతూ... తమను మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... పిఆర్సి, పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, విశ్వనాథుల ప్రసాద్, ముత్తయ్య గారి నాగరాజు, చిట్టెంపెల్లి బాలకిషన్ , శనిగారం రామచంద్రం, గంధపు శ్రీనివాస్ , బానోతు వర్జున్, శనివారం బాలరాజు, ఎస్. సంధ్యారాణి, నజీమా బేగ, గుడికాడి కొమరయ్య, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, మూడ్ భరత్, మూడ్ సురేందర్ పోతుగంటి రమేష్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, బూట్ల శ్రీనివాస్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13 (మన వార్తా ప్రతినిధి )**రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్.కొత్వాలశ్రీనివాసరావుతో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్



ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాలనిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**–సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

# సమాజ సేవకు సిద్ధం శ్రీరామ ఫౌండేషన్



**గజ్వేల్ నవంబర్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన కొంత మంది శ్రీరామ ఫౌండేషన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీరామ ఫౌండేషన్ చైర్మన్. బోయిని రామచంద్రం మాట్లాడుతూ సమాజానికి మా వంతు సేవ చేయాలని లక్ష్యంతో మిత్రులం కలిసి శ్రీరామ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరుపేదలకు విద్యార్థులకు యువతకు మా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని రాబోయే కాలంలో సమాజానికి మా వంతు వివిధ రకాల సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చాడ రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు శనిగారి రాజ్ కుమార్, శిగుళ్ళ మల్లేశం, కోశాధికారి నరేష్ ముఖ్య సలహాదారులు మల్లికార్జున్,ఆంజనేయులు, డాక్టర్ కనకరాజు,సభ్యులు ఆకుల ప్రభాకర్,రవీందర్ రెడ్డి,ప్రభు,బాలరాజు గౌడ్,రాజు,ఎల్లం,సాయి,విష్ణు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు,పెద్ద కొడుకు మన బెంద్రం...

**–పేద కుటుంబ ఆడపిల్ల వివాహానికి 10,వేల రూపాయల విలువగల టేకు మంచాలు అందజేసిన బి.టి.ఆర్ ఫౌండేషన్...**

**ఇల్లంతకుంట,నవంబర్ 13 ( మన వార్త ప్రతినిధి ):**మండలంలోని ప్రతి గ్రామంలో పేద కుటుంబాల కోసం అండగా నిలబడుతున్న నరసక్కపేట ముద్దుబిడ్డ బేంద్రం తిరుపతిరెడ్డి గురువారం ఇల్లంతకుంట



మండలంలోని పొత్తూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన గంటి బక్కయ్య బాలవ్వ దంపతుల కుమార్తె ‘‘రవళి రాజ్ కుమార్’’వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ వారు 10వేల రూపాయల విలువగల టేకు మంచాలను అందజేశారు.బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ,పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు బి.టి.ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయం అందిస్తూనే ఉంటుందని,ప్రతి గ్రామంలో సేవా ప్రతినిధులు సమాచారం అందిస్తే,పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ్ కానుకల రూపంలో సహాయం అందిస్తామని తెలిపారు.ఈ పుణ్య శుభ సందర్భంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు రొండ్ల మల్లారెడ్డి,ఖుంపెల్లి భూంరెడ్డి,రొండ్ల కరుణాకర్ రెడ్డి, గుంటి అనిల్,గుంటి బీరయ్య,చెర్లపెల్లి శ్రీనివాస్,గుంటీ తిరుపతి,చక్రాల రమేష్,గుంటీ శ్రీనివాస్,గుంటీ తిరుమాల్,గుంటీ మల్లేశ్,గుంటీ అనిల్,కల్లేపెల్లి మహేశ్,వదియలా వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ నూతన వదువు కలిసి రవళి రాజ్ కుమార్ వివాహానికి శుభాకాంక్షలు తెలిపారు.( అనంతరం ఇల్లంతకుంట మండలంలో ప్రతి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్ల వివాహాలకు మన పెద్ద కొడుకు లెక్క,మన బేంద్రం తిరుపతి రెడ్డికి కబురు చేస్తే,తక్షణమే స్పందించి పేద కుటుంబాల వివాహానికి ముందుకు వచ్చి 10,వేల రూపాయల విలువగల టేకు మంచాలను అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు.)

# సేరా లైఫ్ క్లినిక్ ను మూసివేయాలి...

**–డాక్టర్ చందు...**

**జమ్మికుంట, నవంబర్ 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ



చేశారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్ ను మూసివేయాలని ఆదేశించారు.అర్హత గల వైద్యులచే వైద్య చికిత్సలు చేయించుకోవాలని, అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ రాజు సబ్ యూనిట్ ఆఫీసర్, సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లోని టీటీడీ కళ్యాణ మండపంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం



**–భక్తులు పెద్ద నంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి...**

**–పిలుపునిచ్చినకార్తీక దీపోత్సవ వ్యవస్థావకఅధ్యక్షులు పోల్సాని సుగుణాకర్... –సామాజిక సేవకుడు ఓదెల నరేష్.....**

**కరీంనగర్ నవంబర్ 13 ( మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా కేంద్రం లోని గాంధీ రోడ్ తిరుమల తిరుపతిదేవస్థానకళ్యాణమండపంలో(బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర్ శర్మ చేశుక్రవారం సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం జరుగుతుందిఅని సుగుణాకర్ రావు, సామాజిక సేవకుడు ఓదెల నరేష్ పిలుపునిచ్చారు ఇట్టి కార్తీక దీపోత్సవానికి భక్తులు భక్తా గ్రేసర్లు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయగలరని కార్తీక దీపోత్సవ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు ఒక ప్రకటనలలో తెలిపారు.

# భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తిని కలిగించే గేయం”వందేమాతరం



**–బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**జమ్మికుంట, నవంబర్ 13( మన వార్త ప్రతినిధి):**స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు.అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు,కార్యకర్తలు విద్యార్థులు,యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దలింగాపూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి సామాను తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు..

**ఇల్లంతకుంట,నవంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలోని పరికరాలను వేరే మండలానికి తరలించే ప్రయత్నం చేయగా గ్రామస్థులు అడ్డుకున్నారు.ఈ విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య వెంటనే అక్కడికి చేరుకొని గ్రామ



ప్రజలతో కలిసి ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య కలిసి పై అధికారులతో మాట్లాడగా,అధికారులు వెంటనే చర్య తీసుకొని ఆ సామాగ్రిని తిరిగి ఆసుపత్రిలో ఉంచారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ మాట్లాడుతూ,పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రజల ఆరోగ్య అవసరాల కోసం అప్పటి బీ.ఆర్.ఎస్ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ రూ.1కోటి 56 లక్షల నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయించినప్పటికీ,ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న సిబ్బందితో గ్రామ ప్రజలు కానీ ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కానీ ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ ఆస్పత్రికి సంబంధించిన పరికరాలను వేరే మండలాలకు తరలించడం కరెక్ట్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకముందు ఈ ఆసుపత్రి నుంచి ఏ సామాను బయటకు వెళితే,అందుకు బాధ్యత సంబంధిత అధికారులు,సిబ్బందిదే.మళ్లీ తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకోం..అని ఆయన హెచ్చరించారు.అలాగే ఆసుపత్రిలో బీపీ చెక్ చేయడానికి పరికరం లేదు,బరువు చెక్ చేయడానికి పరికరం లేదు,నీళ్లు తాగడానికి కూడా సౌకర్యం లేదు అని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం ఎలా కాపాడగలరు...అని ప్రశ్నించారు.త్వరలోనే అధికారులు ఈ అంశంపై చర్యలు తీసుకొని ఆసుపత్రిలో సిబ్బంది,పరికరాలు,అవసరమైన సదుపాయాలు కల్పించాలి.లేదంటే మేము పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదు..అని జితేందర్ గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుమార్,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మరియు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఎలవేని రమేష్,అంతగిరి రాజు,గ్రామ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరిష్ ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు



**ఎల్కతుర్తి, నవంబర్ 13 (మన వార్త ప్రతినిధి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వివిధ దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల ప్రగతిని తహసీల్దార్ ప్రసాద్ రావుని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అందిన దరఖాస్తుల రిపోర్టును పరిశీలించి, ప్రజలకు సేవలందించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలనీ, ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, ప్రజా సేవల అమలు విధానాన్ని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ రమేష్ తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలి

**–సెంటర్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి...**

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**ఎల్కతుర్తి నవంబర్ 13 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం సూరారం,ఎల్కతుర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సూరారంలోని ధాన్యం కొనుగోలు సెంటర్లో నిర్వాహకుల పనితీరు, వసతులు సరిగా లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం హనుమకొండ: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులు, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం, ఎల్కతుర్తి లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సూరారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడంపై నిర్వాహకుల పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, కనీస సౌకర్యాలను ఎందుకు కల్పించలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఎల్కతుర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన తర్వాతనే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గన్నీ సంచులు సరిపోను దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాలని, గన్ని సంచుల అవసరం మేరకు ఏపీవోకు సమాచారం అందించి ఇండెంట్ పెట్టించాలన్నారు. ప్రతి దాన్యం కొనుగోలు వద్ద తప్పనిసరిగా ధాన్యానికి సంబంధించిన కనీసం మద్దతు ధర, తేమశాతం, తదితర వివరాలు తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ బ్యానర్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై ఇబ్బందులు ఫిర్యాదుల కోసం రైతులకు ఉపయోగపడే విధంగా కంట్రోల్ రూమ్ నంబర్ ను ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీరు, నీడ సౌకర్యాలు ఉండాలని, గన్ని సంచులను భద్రపరచుకోవడానికి గది ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వర్షాల నుండి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని క్లీన్ చేసుకునేలా సౌకర్యం ఉండాలన్నారు. రైతులు ధాన్యం తరలింపును సొంత ఖర్చులతో చేయవద్దని, ధాన్యం కాంట పూర్తి కాగానే ప్యాడి ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నడిపి జీవితాలు నాశనం చేసుకోవద్దు



**గజ్వేల్ నవంబర్ 13 మన వార్త ప్రతినిధి** మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు ఈరోజు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించిన గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళిలిఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూలి గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది వాహనదారులకుమద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్ల పై 10 వేల రూపాయల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. మరియు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండవసారి దొరికితే 15వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరియు ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్ఫింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, మద్యం సేవించి వాహనాలు నడిపే వాటిపై ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13 ( మనవార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనవంబర్ 6,7 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నుండి హాజరైన 26 మంది బృందంలో 8 మంది విద్యార్థిని విద్యార్థులు బహుమతులు సాధించి నందుకు






గాను జిల్లా కలెక్టర్ ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ ఎనిమిది మంది బృందం ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి రాష్ట్రస్థాయి పోటీల విశేషాలను వివరించారు. వీరిలో వి అన్షిత విజువల్ ఆర్ట్స్ ( టు డి ) లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొంది, పూణే లో జరిగే జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలలోపాల్గొంటున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి బహుమతులు పొందిన విద్యార్థుల వివరాలు:వి అన్షిత, విజువల్ ఆర్ట్స్ ( టు డి ) – ప్రథమ బహుమతి ఎం ధవళ, శాస్త్రీయ నృత్యం – ద్వితీయ బహుమతి సేవిత శ్రీ వైష్ణవి, గాత్ర సంగీతం – ద్వితీయ బహుమతి జి. అభినవ్ భవన్, వాద్య సంగీతం – ద్వితీయ బహుమతి.డి భావన, వాద్య సంగీతం – తృతీయ బహుమతి పి శ్రీ వైష్ణవి, బి . మీనామృత, – విజువల్ ఆర్ట్స్( త్రీడీ )(గ్రూప్–ప్రోత్సాహక బహుమతిబి సుగంధిని, విజువల్ ఆర్ట్స్ – త్రీ డి ప్రోత్సాహక బహుమతి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, ఎస్కే. సైదులు, ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కిష్టా రెడ్డికి ఎమ్మెల్యే సత్యనారాయణ అండ...


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

The Hon'ble Chief Minister desires that the treatment of Rondla Kista Reddy, S/O Mallareddy, H.no:3-15,Rondla wada,Rondla area Repaka village Ellanthakunta mandal , RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo fixation.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes.

Yours sincerely,

Copy to:
SRI DR KAVVAMPALLY SATYANARAYANA,
MLA - MANAKONDUR
Copy to:
Rondla Kista Reddy,
S/O Mallareddy,
H.no:3-15,Rondla wada,Rondla area Repaka village Ellanthakunta mandal , RAJANNA SIRCILLA

**ఇల్లంతకుంట,నవంబర్ 13 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామానికి చెందిన రోడ్ల కిష్టా రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన గ్రామ మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం వివరాలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమిటి రెడ్డి భాస్కర్ రెడ్డికు తెలియజేయగా,ఆయన తక్షణమే మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో మాట్లాడారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,కిష్టా రెడ్డి చికిత్స ఖర్చుల కోసం రూ. 2 లక్షల 50 వేల విలువైన ఎల్‌ఓసీ (LOC) మంజూరు చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కిష్టా రెడ్డి కుటుంబ సభ్యులు, కథ సుమలత మల్లేశం, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ నవంబర్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు మర్యాల శ్రీనివాస్ పద్మ దంపతుల కుమార్తె అల్లుడు వివాహం జగదేవపూర్ మండలం అల్రాజుపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వారితో పాటు గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, దూబకుంట లక్ష్మణ్,ప్రభాకర్, నాగేంద్రం, మెట్ రాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో ఇంగ్లీష్ కాలిగ్రఫీ శిక్షణా కార్యక్రమం...

**ఇల్లంతకుంట,నవంబర్ 13 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంగ్లీష్ కాలిగ్రఫీపై ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. విద్యార్థుల్లో అందమైన హస్తలేఖనంపై అవగాహన పెంపు,రాతశైలి అభివృద్ధి,అక్షరాల రూపకల్పనలో నైపుణ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ప్రసిద్ధ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ విద్యార్థులకు అక్షర నిర్మాణ విధానాలు, పెన్ హోల్డింగ్ టెక్నిక్స్, స్పేసింగ్,స్ట్రోక్స్ ప్రాధాన్యతను వివరించారు. అందమైన హస్తలేఖనం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా విద్యార్థుల క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసానికి ప్రతీక అని చెప్పారు. రాతలో అందం పెరిగితే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని విద్యార్థులకు



సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో అందమైన చేతిరాతకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. పాఠ్యాంశాల అభ్యాసం ఎంత ముఖ్యమో,అందమైన హస్తలేఖనం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలు,నోట్స్ తయారీ,సమాధాన పత్రాలు రాయడంలో అందమైన చేతిరాత విద్యార్థులకు అదనపు ప్రయోజనంగా నిలుస్తుందని తెలిపారు. ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి సాధన చేస్తే ప్రతి విద్యార్థి అద్భుతమైన హస్తలేఖనాన్ని సాధించగలడని ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నయీంఉద్దీన్,మల్లారెడ్డి,లక్ష్మణ్,జీవన్,శంకర్,మమత,రాజశేఖర్,దేవరాజ్,కిషోర్,రమేశ్,యాదగిరి,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కాలిగ్రఫీపై పట్టు సాధించారు. అనంతరం వారు తమ అనుభవాలను పంచుకుంటూ,ఈ శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను పాటించి హస్తలేఖనాన్ని మరింత మెరుగుపరుచుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు పీ ఎస్ కే ఫౌండేషన్ బ్యాగుల పంపిణీ...



**జమ్మికుంట, నవంబర్ 13( మన వార్త ప్రతినిధి):** చదువు ప్రతి ఒక్కరి హక్కు అని ప్రాథమిక దశ నుండే మంచి క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని పీ ఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ పటేల్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని ప్రాథమిక పాఠశాలలో పొనగంటి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు సాత్విక్ మాట్లాడుతూ మా నాన్న పేరు పై ఫౌండేషన్ ఏర్పాటు చేయడం, మా నాన్న జన్మదినం సందర్భంగా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజల కడుపు నింపుతూ సామాన్య నిరుపేద కుటుంబాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులు,పుస్తకాలు అందిస్తూ సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా ముందు కూడా పిఎస్ కే ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు మా పిఎస్కే ఫౌండేషన్ లో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ధర్మపోరాట దీక్ష...



**కరీంనగర్,నవంబర్13( మన వార్త ప్రతినిధి):** బీసీ జేఏసీ నాయకులు దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షలు స్థానిక కలెక్టరేట్ రోడ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆది మల్లేశం హాజరై మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ ధర్మదీక్ష పోరాట దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలని మన డిమాండ్లతో రిజర్వేషన్లు ఎవరి ఇచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు మేమెంతో మాకంత వాటాలు కావాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్ 18న ఎంపీలతో ములక్కాత్ 23వ తేదీన అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దీక్షకు తెలంగాణ జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కూడా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు జిఎస్ ఆనంద్ దేవరకొండ సంతోషి లక్ష్మి , మంతెన కిరణ్,వాయిల రాజ్ కుమార్,గుమ్మడి శ్రీనివాస్ , ఆశిష్ గౌడ్ ,బియ్యని తిరుపతి , రవీంద్ర చారి , రామ్మూర్తి , నితిన్ , తో పాటు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్



**రోడ్డు ప్రమాదంలో చనిపోయిన షేక్ షబ్బీర్ బాబా కుటుంబానికి 5000ఆర్థిక సహాయం** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో షేక్ షబ్బీర్ బాబా బైక్ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కలకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతపల్లి వెంకటయ్య గౌడ్ అతి కుటుంబానికి మనోధైర్యం చెప్పి తమ వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. షేక్ షబ్బీర్ బాబా ఎంతో మంచి వ్యక్తి అని అతని కుటుంబానికి తమ వంతు సహాయం చేయడం జరిగిందని ఇంకా ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మల్లేష్. బచ్చమోని మల్లేష్. పులి కర్ణాకర్. గుండాల చంద్రయ్య. రెడ్డి మౌని తానేష్. చింతపల్లి నరసింహా. మల్లె సైదులు. బూరెల సాయి. కలకొండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఢిల్లీ పేలుళ్ల మృతులకు బీజేపీ సంతాపం...




**–ఇల్లంతకుంటలో కొవ్వొత్తుల ర్యాలీ...**

**ఇల్లంతకుంట,నవంబర్ 13 (ప్రత్యేక ప్రతినిధి):** ఢిల్లీ పేలుళ్లలో మృతులైన వారికి సంతాపం తెలియజేస్తూ,ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఉగ్రవాదం అంటే పేద,నిరక్షరాస్యుల పని అనుకునే కాలం పోయింది. ఇప్పుడు చదువుకున్న ప్రొఫెసర్లు,డాక్టర్లు,యూట్యూబర్లు,మోటివేషనల్ స్పీకర్లు కూడా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.. అని అన్నారు. ఉగ్రవాద చర్యలకు పాల్పడేవారే కాకుండా వారికి ప్రత్యక్ష పరోక్ష మద్దతు తెలిపేవారూ ఉగ్రవాదులేనని వ్యాఖ్యానించారు. భారత సమాజం ఉగ్రవాద మూలాలను ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మేకల మల్లేశం,జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ,మండల నాయకులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కూనబోయిన బాలరాజు,పిల్లి గోపాల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,కార్యకర్తలు కూనబోయిన పరశురాములు,నాయిని శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 న ప్రత్యేక లోక్ అదాలత్..

**కరీంనగర్,నవంబర్ 13( మన వార్త ప్రతినిధి):** ఈనెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అదనపు సివిల్ జడ్జి కే రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని కోర్టులలో ఈ నెల 15 వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కరీంనగర్ ఇంచార్జి కార్యదర్శి అదనపు సివిల్ జడ్జి కే రాణి తెలిపారు. రాజుపడదగిన కేసులు,క్రిమినల్ కేసులు సివిల్ దావాలు,కుటుంబ తగాదాలు సంబంధించిన కేసులు,చెక్ బౌన్స్ కేసులు,మోటార్ వెహికల్ చట్టంకు సంబంధించిన కేసులు,బ్యాంకు కేసులు, చిట్ ఫండ్ కేసులను ఈ లోక్ అదాలత్ లో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించ బడుతాయని తెలిపారు. కావున కక్షధారులు ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రిమినల్ కేసులను రాజీపడదగిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం....



**వేములవాడ మన వార్త ప్రతినిధి దెబ్బేటి** వేములవాడ స్తంభం పెల్లి సాయిబాబా ఆలయం లో గురు వారం నాడు గురిజీ డాక్టర్ దేవదాసు స్వామి ఆధ్వర్యంలో సాయి నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనేకమంది భక్తులు సాయిబాబా వారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురజీ దేవదాసు స్వామి వారు మాట్లాడుతూ ప్రతి గురువారము ప్రత్యేక పూజలు సాయిబాబా వారికి నిర్వహిస్తామని అలాగే అన్నప్రసాద వితరణ కూడా చేస్తామని దేవదాసు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, కర్ణాకర్, లక్ష్మీపతి గౌడ్, గణేష్, రాములు, రామకృష్ణ, యాదగిరి, పాల్గొన్నారు

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజి వర్ధంతి




**వేములవాడ నవంబర్ 13 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర కవి, సామాజిక పోరాట యోధుడు కాళోజి నారాయణరావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్. శేఖర్ మాట్లాడుతూ, "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అనే ఆదర్శ సూక్తితో ప్రజల బాధలను, సామాజిక సమస్యలను తన రచనల ద్వారా ప్రతిబింబించిన కాళోజి గొప్పతనాన్ని కొనియాడారు. ఆయన ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ...**
**-వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం...**

**వేములవాడ నవంబర్ 13 (మన వార్త )**వృత్తి ధర్మంలో భాగంగా ఈ నెల 12న నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్ , అశోక్ లు వారి సిబ్బంది న్యాయవాది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడానికి ఖండిస్తూ, పోలీసుల దుశ్చర్యకు నిరసనగా గురువారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులందరం నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్,పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర్ రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ, వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళ న్యాయవాదులు తదితరులున్నారు.



## లంచ్ బ్రేక్ పేరుతో వినియోగదారుల సేవకు నిరాకరిస్తున్న బ్యాంకులు

**-హైకోర్టు న్యాయవాది నోముల ప్రసన్నకుమార్...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, నవంబర్ 13, మనవార్త.** ప్రస్తుతం చాలా మంది కస్టమర్లు బ్యాంకుల్లో సేవలు పొందడానికి వెళ్లినప్పుడు, మధ్యాహ్న భోజన సమయంలో 'లంచ్ బ్రేక్' పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇది చట్టపరంగా అనుమతించబడిన పద్ధతి కాదని హైకోర్టు న్యాయవాది ప్రసన్న కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, పబ్లిక్, ప్రైవేట్ లేదా కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో లంచ్ బ్రేక్ కోసం ఎలాంటి ఫిక్స్‌డ్ టైమ్ లేదు. బ్యాంకులు తమ సర్వీస్‌లను అవిరామంగా అందించాలి. అలాగే బ్యాంకు ఉద్యోగులు భోజనం చేసుకోవడానికి మార్పిడి (షిఫ్ట్) వ్యవస్థను అమలు చేస్తారు. అంటే, కొంతమంది ఉద్యోగులు ఒక సమయంలో భోజనం చేస్తూ, మిగతావారు కస్టమర్లకు సేవలు అందిస్తారు. లంచ్ సమయంలో కూడా బ్యాంకులో కనీసం ఒక సిబ్బంది సభ్యుడు కస్టమర్ల అవసరాలకు అందుబాటులో ఉండాలి. ఇది ఆర్బీఐ ఆదేశాల ప్రకారం తప్పనిసరి, ఎటువంటి కౌంటర్ అటెండ్ కాకుండా ఉండకూడదు. ఆర్బీఐ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బ్యాంకింగ్ రెగ్యులేషన్ 2007 మార్చి 10న అధికారికంగా పేర్కొన్నట్లుగా, బ్యాంకులకు లంచ్ టైమ్ ఫిక్స్ చేయబడలేదు. బ్యాంకులు గేట్లు లాక్ చేసి కస్టమర్లను బయట వేచి ఉంచడం లేదా సేవలు ఆపడం చట్టవిరుద్ధం అని వివరించారు. ఆర్బీఐ మాస్టర్ సర్క్యులర్ ఆన్ కస్టమర్ సర్వీస్ (2015 తర్వాత అప్‌డేట్‌లు, 2025 ఆక్టోబర్ వరకు) ప్రకారం, బ్యాంకులు వర్కింగ్ అవర్స్‌లో అవిరామ సేవలు అందించాలి మరియు రిలీఫ్ అరేంజ్‌మెంట్లు చేయాలి అని ఆదేశాలు జరి చేసాయి. ఒకప్పుడు బ్యాంకుల్లో లంచ్ బ్రేక్ సాధారణంగా ఉండేది. కానీ, కస్టమర్ సంరక్షణ మరియు కస్టమర్ సేవా హక్కుల అవగాహన పెరగడంతో ఈ పద్ధతి మారింది. ఇప్పుడు ఏ బ్యాంకూ లంచ్ బ్రేక్ పేరిట కస్టమర్లను వేచి ఉంచడం లేదా సేవలు ఆపడం చట్టవిరుద్ధం. మీరు ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటే, వెంటనే ఆర్బీఐ కస్టమర్ కేర్‌కు (ఫోన్: 14440 లేదా 022-22602200) కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని కూడా తెలియజేసారు. బ్యాంకు మేనేజర్‌కు కూడా మొదట ఫిర్యాదు చేయడం మంచిది. ప్రజలు తమ హక్కుల గురించి తెలుసుకోవడం ముఖ్యం. మరియు ప్రజల హక్కులు కూడా ప్రతిఒకరు తెలుసుకోవాలని హై కోర్టు న్యాయవాది నోముల ప్రసన్న కుమార్ తెలియజేసారు.



## మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, నవంబర్ 13, మనవార్త.** మల్లాపూర్ సర్వే నెం 110 లోని 300 గజాల ప్రభుత్వ స్థలం, 1996లో అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు, అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నవోదయ మహిళ మండలికి కేటాయించిన స్థలంలో అప్పటి కాప్రా మున్సిపాలిటీ వారు శాశ్వత భవనం నిర్మించడం జరిగింది. సదరు స్థలంలో భవన నిర్మాణం చేసిన తరువాత మిగిలిన ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. కాని ఇట్టి స్థలాన్ని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో అట్టి స్థలాన్ని కబ్జాలను నుండి కాపాడి ప్రజలకు ఉపయోగ పడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కి వివరించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, పిజి సుదర్శన్,రాజేష్, గున్నరఘు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు బిగ్ అలర్ట్..




**-ఈనెల 15 నుండి టోల్ ప్లాజాలలో పెద్ద మార్పులు!**

**న్యూఢిల్లీ,** మీరు తరచుగా హైవేలపై ప్రయాణిస్తుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. నవంబర్ 15, 2025 నుండి టోల్ ప్లాజాలలో కొత్త నిబంధన అమలు చేయనున్నారు. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మీ వాహనంపై లేకపోతే లేదా ట్యాగ్ విఫలమైతే మీరు భారీ జరిమానాను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే డిజిటల్ చెల్లింపులు చేసే వారికి ప్రభుత్వం గణనీయమైన మినహాయింపును ప్రకటించింది.కొత్త నియమం ఏమిటి?కేంద్ర ప్రభుత్వం 2008 నాటి జాతీయ రహదారి రుసుము నిబంధనలను సవరించి కొత్త నిబంధనను అమలు చేసింది. ఈ నిబంధన ప్రకారం.. ఒక డ్రైవర్ చెల్లుబాటు అయ్యే లేకుండా టోల్ ప్లాజాలోకి ప్రవేశించి నగదుతో చెల్లిస్తే, వారి నుండి టోల్ రుసుము రెట్టింపు వసూలు చేయనున్నారు. అయితే అదే డ్రైవర్ లేదా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించి చెల్లిస్తే వారు టోల్ రుసుము కంటే 1.25 రెట్లు మాత్రమే చెల్లించాలి. పర్యవసానంగా డ్రైవర్లు ఇప్పుడు నగదుతో కంటే డిజిటల్ చెల్లింపులతో తక్కువ చెల్లిస్తారు.మీ వాహనం టోల్ రుసుము రూ.100 అనుకుందాం. మీ పనిచేస్తుంటే అది రూ.100 మాత్రమే అవుతుంది. మీ విఫలమైతే, మీరు నగదుతో చెల్లిస్తే మీరు రూ.200 చెల్లించాలి. మీ విఫలమైతే, మీరు తో చెల్లిస్తే మీరు రూ.125 చెల్లించాలి. దీని అర్థం డిజిటల్ చెల్లింపులకు ఇప్పుడు ప్రత్యక్ష ఉపశమనం లభిస్తుంది. అయితే నగదు లావాదేవీలు ఎక్కువ చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి.ప్రభుత్వం ఈ మార్పు ఎందుకు చేసింది?కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఈ సవరణ ఉద్దేశ్యం టోల్ వసూలు వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, నగదు లావాదేవీలను తగ్గించడం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం. ఈ చర్య టోల్ ప్లాజాల వద్ద పొడవైన క్యూలను తగ్గించడమే కాకుండా ప్రయాణికులకు వేగవంతమైన,సున్నితమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని మంత్రిత్వ శాఖ చెబుతోంది.ఎవరు ఎక్కువ ప్రయోజనం పొందుతారు?ఈ మార్పు ముఖ్యంగా ఏదైనా కారణం చేత FASTag స్కాన్ చేయలేని లేదా ట్యాగ్ గడువు ముగిసిన డ్రైవర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. గతంలో వారు డబుల్ టోల్ చెల్లించవలసి వచ్చేది. కానీ ఇప్పుడు వారు యూపీఐ ద్వారా చెల్లించడం ద్వారా ఉపశమనం పొందుతారు


# అదా శర్మ సంచలనం...



**– "సగం దేశం నన్ను చంపాలనుకుంది!"**

**హైదరాబాద్,** ప్రముఖ నటి అదా శర్మ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 2008లో దర్శకుడు విక్రమ్ భట్ తెరకెక్కించిన హారర్ మూవీ '1920' తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అదా, తన నటనతో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో పూరి జగన్నాథ్  నితిన్ కాంబినేషన్‌లో వచ్చిన 'హార్ట్ ఎటాక్' మూవీతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ చిత్రంలోని ఆమె ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయి. తర్వాత 'సన్నాఫ్ సత్యమూర్తి', 'క్షణం', 'కల్కి' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చోటు సంపాదించింది. అయితే ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో ఆమె బాలీవుడ్‌పై దృష్టి పెట్టింది. తన అందం, గ్లామర్‌తో పాటు రిస్క్ ఉన్న పాత్రలను ఎంచుకోవడంలో అదా ఎప్పుడూ ముందుంటుంది. అదే ధైర్యం ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. 2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ' అదా శర్మ జీవితానికి నిజమైన టర్నింగ్ పాయింట్ అయింది. ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా దేశవ్యాప్తంగా భారీ చర్చకు దారితీసింది. రాజకీయ వివాదాల మధ్య విడుదలైన ఈ చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ మూవీతో అదా ఒక్కసారిగా నేషనల్ లెవెల్‌లో పాపులర్ అయింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అదా మాట్లాడుతూ.."ది కేరళ స్టోరీ విడుదలైనప్పుడు సగం దేశం నన్ను చంపాలని అనుకుంది. కానీ మిగతా సగం దేశం నన్ను ప్రేమించి రక్షించింది. 1920 నుంచే నేను రిస్క్ ఉన్న రోల్స్ ఎంచుకుంటున్నాను. ఆ రిస్క్ వల్లే నేడు నాకు గుర్తింపు వచ్చింది. పాత్రలో భావోద్వేగం లేకపోతే నచ్చదు. యాక్షన్ సీన్లు ఉండాలి అని వెల్లడించింది. ఇక ప్రస్తుతం అదా శర్మ, దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ నివసించిన అదే ఫ్లాట్‌లో ఉంటోంది. ఆ ఇంట్లో సుశాంత్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ ఫ్లాట్‌ను చాలా మంది అద్దెకు తీసుకోవడానికి భయపడ్డా, అదా మాత్రం ధైర్యంగా అక్కడే ఉంటోంది. ఇటీవల ఆమె 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' సినిమాలో శక్తివంతమైన పాత్రలో కనిపించింది. అదనంగా మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. సోషల్ మీడియాలో కూడా అదా యాక్టివ్‌గా ఉంటూ, తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులు, ఫిట్‌నెస్ వీడియోలు, డాన్స్ క్లిప్స్, గ్లామరస్ ఫోటోషూట్లతో తరచూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది. సవాలు ఉన్న పాత్రలతోనే అదా శర్మ తనదైన ముద్ర వేసుకుంటూ బాలీవుడ్‌లో సత్తా చాటుతోంది.

# విజయ్ దేవరకొండ మాటలకి కన్నీళ్లు పెట్టుకున్న రష్మిక..



**హైదరాబాద్,** రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ చిత్ర సక్సెస్ మీట్ బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అలానే తన మాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ .. 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా చూశాను. చాలా సార్లు కన్నీళ్లు ఆపుకోవాల్సి వచ్చింది. ఇది నేను ఇటీవల చూసిన గొప్ప చిత్రాల్లో ఒకటి. రష్మిక కూడా చాలా కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుంది. ఎవరు ఎగతాళి చేసినా, విమర్శించినా ఆమె దానిని పట్టించుకోదు. కేవలం తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఈరోజు ఈ స్థాయికి చేరుకుంది. ఆమె నిజంగా ఒక అద్భుతమైన మహిళ. ఒకరోజు ప్రపంచం నీ ప్రతిభను గుర్తిస్తుంది అని నేను చెప్పాను అది నిజమైంది," అంటూ రష్మికను ప్రశంసించారు. విజయ్ మాటలు విన్న రష్మిక భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకుంది. అనంతరం ఆమె మాట్లాడుతూ .."'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రారంభం నుంచి సక్సెస్ అయ్యే వరకు విజయ్ కూడా మా టీమ్‌లో ఒక భాగంలా ఉన్నాడు. ప్రతి ఒక్కరి జీవితంలో విజయ్ దేవరకొండ లాంటి వ్యక్తి ఉండటం నిజంగా ఒక ఆశీర్వాదం," అని చెప్పడంతో ఆడిటోరియం దద్దరిల్లింది. ఈ ఇద్దరి మధ్య చోటుచేసుకున్న ఎమోషనల్ మోమెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ది గర్ల్ ఫ్రెండ్ చిత్రం రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కగా, ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని, దివ్య నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరోగా నటించారు. గత శుక్రవారం విడుదలైన ఈ చిత్రంలో రష్మిక మందన్నా ప్రధాన పాత్ర పోషించింది. ఆమె నటించిన తొలి లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇది. ఈ సినిమాకి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. అదే సమయంలో ఇప్పటికే బ్రేక్ ఈవెన్ దాటి లాభాల్లోకి వెళ్తోంది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో సక్సెస్ సెలబ్రేషన్ నిర్వహించారు. దీనికి విజయ్ దేవరకొండ గెస్ట్ గా హాజరయ్యారు. ఇందులో రష్మిక మాట్లాడుతూ ఎమోషనల్ కావడం, విజయ్.. రష్మిక చేతిని ముద్దాడడం ఈవెంట్‌కి హైలైట్‌గా నిలిచాయి.

# కొత్త అవతారంలో షేన్ వాట్సన్




**– కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా నియామకం..!**

**ముంబై,** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

# రోహిత్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర క్రికెట్ బోర్డు




**ముంబై,** టీమిండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మకు దేశవాళీ క్రికెట్ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కు సన్నాహకంగా రోహిత్ దేశవాళీ వన్డే టోర్నీ అయినా విజయ్ హజారే టోర్నీలో ముంబై తరఫున ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. ఈ టోర్నీలో పాల్గొనే విషయాన్ని రోహిత్ మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు తెలియజేశాడని, వారు కూడా సంతృప్తి వ్యక్తం చేశారనే ప్రచారం జరుగుతోంది. విజయ్ హజారే ట్రోఫీతో పాటు కుదిరితే దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ హిట్ మ్యాన్ పాల్గొంటాడని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ టోర్నీలో రోహిత్ శర్మ ఆడే విషయంపై మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ స్పందించాడు. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆయన కొట్టి పారేశాడు. విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీల్లో ఆడాలనుకున్న విషయాన్ని రోహిత్ తమ దృష్టికి తేలేదని సంజయ్ స్పష్టం చేశాడు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రోహిత్ ముంబై తరఫున ఆడితే అది గొప్ప విషయమని ఆయన తెలిపాడు. దేశవాళీ క్రికెట్ లో రోహిత్ వంటి స్టార్ ప్లేయర్లు ఆడితే యువ ఆటగాళ్లకు ప్రేరణగా ఉంటుందని అన్నారు. ఆటగాళ్లు ఎంతటి వారైనా, జాతీయ జట్టు అవకాశాలు రావాలంటే దేశవాళీ క్రికెట్‌లో తప్పక ఆడాలని నిబంధనలు పెట్టిన బీసీసీఐ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కార్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. మరోవైపు ఇటీవల కాలంలో టీమిండియా వెటరన్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి భవిష్యత్‌పై అనేక వార్తలు వినిపించాయి. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న ఈ ఇద్దరూ.. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఆడాలని భావిస్తున్నారు. ఇది జరగాలంటే వీరిద్దరి ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్‌ను కాపాడుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ రోహిత్, కోహ్లికు దేశవాళీ టోర్నీల్లో ఆడాలని సూచించినట్లు తెలుస్తుంది. ఇక ఇటీవల ఆస్ట్రేలియా టూర్ లో రోహిత్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా తో జరిగిన మూడో వన్డేల్లో సెంచరీ, హాఫ్ సెంచరీతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును రోహిత్ గెల్చుకున్నాడు. ఈ సిరీస్‌లో రోహిత్ ఫిట్‌గా కనిపించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com